




# అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం శ్రీ సత్యసాయి 5
ఆదివారం 27 ఏప్రిల్ 2025


# పెహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో జిల్లాలో హై అలెర్ట్



- జిల్లా ఎస్పీ ఆదేశాలతో జన సమ్మర్ధ ప్రాంతాలలో జిల్లా అంతటా ఏకకాలంలో క్షుణ్ణంగా తనిఖీలు
- ఆయా పోలీసులతో పాటు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ప్రత్యేక బృందాలచే చెకింగులు
- ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర జన సమ్మర్థ ప్రాంతాలతో పాటు లాడ్జిలు, హోటళ్లలో సోదాలు
- బస్సులు, రైళ్లు, కార్లు మరియు జిల్లా సరిహద్దులు రాష్ట్ర సరిహద్దుల్లో గట్టి నిఘా





అనంతపురం, ఏప్రిల్ 26 (అనంత ప్రభ)
పెహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ జిల్లాలో హై అలెర్ట్ ప్రకటించారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో జన సమ్మర్ధ ప్రాంతాలలో అనుమానితులు, వారి లగేజీలను మరియు పార్శిళ్లను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లు, ముఖ్య రహదారులు మరియు జిల్లా సరిహద్దులు, రాష్ట్ర సరిహద్దుల్లో ఆయా పోలీసులతో పాటు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ప్రత్యేక పోలీసు బృందాలచే చెకింగులు చేశారు. జిల్లా అంతటా ఏక కాలంలో తనిఖీలు కొనసాగించారు. బస్సులు, రైళ్లల్లో మరియు పార్శిల్ సర్వీస్ కార్యాలయాలు చెకింగులు చేయడంతో పాటు జిల్లా సరిహద్దులు, రాష్ట్ర సరిహద్దుల్లో వాహనాలు తనిఖీ నిర్వహించారు

## కొర్రకోడులో భూ రీ సర్వేకు హాజరవుతున్న రీ సర్వే అధికారులు




కూడేరు, ఏప్రిల్ 26 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు గ్రామంలో ఇటీవల కూటమి ప్రభుత్వం భూ రీ సర్వేను కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం అందరికీ తెలిసిందే , కొర్రకోడు గ్రామ రెవిన్యూ నందు భూ విస్తీర్ణము ఎక్కువగా ఉన్నందున ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా భూ రీసర్వే కార్యాలయం నుండి మరియు ఇతర మండలాల నుండి కొర్రకోడు గ్రామంలో జరుగుతున్నటువంటి భూ రీ సర్వే కు గ్రామ సర్వేయర్లు హాజరవుతున్నారు. కావున ప్రతి రైతూ తప్పక హాజరై మరియు మీ భూమి హద్దులు చూపించుకొని రీ సర్వే అధికారులకు సహకరించి సర్వే చేయించుకోవాలిని అలాగే ఈ గ్రూపులో ఉన్న రైతులందరూ సమన్వయంతో మిగిలిన రైతులు కూడా తెలియజేసి ఈ భూ రీసర్వే లో రీ సర్వే అధికారులకు రైతు సహకరించాలని తెలియజేయడమైనది. రైతులందరూ తప్పక హాజరై, మీ భూమి హద్దులు చూపించాలని దశాబ్దాలుగా రైతుల భూముల మధ్య, భూమి గట్లు మధ్య ఉన్నటువంటి భూ సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా కోరడమైనది. రైతులకు 3రోజులు ముందే నోటీసు ద్వారా మరియు ఈ గ్రూప్ నందు రైతులకు తెలియజేస్తారు. రైతులు ఏవైనా సమస్యలు ఉంటే మండల భూ రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది.






## గాయపడిన వైఎస్ఆర్సిపి నాయకుడు అంజన్ రెడ్డిని పరామర్శించిన ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల , ఏప్రిల్ 26 (అనంత ప్రభ)
శింగనమల మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకుడు అంజన్ రెడ్డి పై లోలూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గత కొద్దిరోజుల క్రితం దాడి చేసిన సంగతి తెలిసిందే.
గ్రామానికి వెళ్లి టిడిపి దాడిలో గాయపడిన అంజన్ రెడ్డిని పరామర్శించారు. ఆరోగ్య విషయంపై అడిగి తెలుసుకున్నారు. దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని వారికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.
అనంతరం శింగనమల మండలం చిన్నజలాలపురం గ్రామనికి చెందిన వైస్సార్సీపీ నాయకుడు సి. ఆదిరెడ్డి కుమారుడు సి. హరనాథ్ రెడ్డి(28) ఉద్యోగం రాలేదని మనస్థాపంతో గత కొద్దిరోజుల క్రితం తోటలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.
విషయం తెలుసుకొని ఆలూరు సాంబ శివారెడ్డి గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను



పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డున అందుకున్న ఆత్మకూరు కేజీబీవీ విద్యార్థిని పి.భార్గవి

ఆత్మకూరు, ఏప్రిల్ 26 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల 23వ తేదీన విద్యాశాఖ విడుదల చేసిన 10 వ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో ఆత్మకూరు కేజీబీవీ పాఠశాల విద్యార్థిని పి. భార్గవి 584 మార్కులతో మొదటి స్థానంలో ఉత్తీర్ణతను సాధించి రికార్డును సొంతం చేసుకున్నారు. ఇటీవల 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో ఆత్మకూరు కేజీబీవీ నందు 584 మార్కులతో మొదటి స్థానంలో నిలవగా జిల్లాలోని కేజీబీవీ పాఠశాలలో ద్వితీయ స్థానంలో నిలిచినందుకు జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు కేజీబీవీ పాఠశాల విద్యార్థిని పి. భార్గవి కి ప్రిన్సిపల్ లీమరోసా ఆధ్వర్యంలో శనివారం రోజు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ (ఐఏఎస్ ) చేతుల మీదుగా పి. భార్గవి అవార్డును అందుకున్నారు. అనంతరం కేజీబీవీ నందు ఉత్తీర్ణత శాతాన్ని సాధించడానికి మరియు విద్యార్థినికి క్రమశిక్షణతో పాటు ఉత్తమ విద్య శిక్షణ ఇచ్చిన ప్రిన్సిపాల్ లీమారోస్ ను అభినందించారు. అవార్డు ప్రధాన కార్యక్రమంలో ప్రిన్సిపల్ లీమరోస్ తో పాటు విద్యార్థిని తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## కక్షలు, కార్పణ్యాలు వద్దు... చదువు, అభివృద్ధిలే ముఖ్యం అప్పేచెర్ల గ్రామస్తులతో సమావేశమైన తాడిపత్రి ఏఎస్పీ

తాడిపత్రి , ఏప్రిల్ 26 (అనంత ప్రభ)
కక్షలు, కార్పణ్యాలు వద్దు... చదువు, అభివృద్ధిలే ముఖ్యమని తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి సూచించారు. సమస్యాత్మక గ్రామమైన పెద్దవడగూరు మండలం అప్పేచెర్లలో పర్యటించి గ్రామస్తులతో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ... గ్రామంలో అందరూ సోదరభావంతో మెలగాలన్నారు. ఏవైనా సమస్యలున్నా వాటికి చట్ట పరిధిలో పరిష్కార మార్గాలు ఆలోచించాలన్నారు. అంతేగాని ప్రతి సమస్యకు గొడవే పరిష్కారం అనుకుంటే అందరూ జైల్లో ఉంటారన్నారు. జైలు శిక్ష అనుభవించి మీరు బయటకు వచ్చేసరికి మీకున్న వయసు అయిపోతుంది మీ పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుంది కాబట్టి ప్రతిదీ చట్ట పరిధిలో భూమి సమస్యలు గానీ ఇతర సమస్యలు గానీ కోర్టు పరిధిలో గాని ఎమ్మార్వో గారి దగ్గర గాని పరిష్కరించుకోవాలన్నారు. ఇంకా ఏవైనా మీకు సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్కు వచ్చి మీ సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుంచి ఎటువంటి గొడవగాని సమస్యలు గాని లేకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగడానికి ప్రజలందరూ సహకరించాలన్నారు.
అనంతరం... గ్రామంలో ఉన్న రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఏదైనా మళ్లీ నేరంలో పాల్గొంటే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో




బాల్యవివాహాలు జరగరాదని... 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు వివాహం చేసినట్లయితే వారి బంధువులు పూజారి ఇతర మ్యారేజ్కి సహకరించిన వారందరిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. ఆతర్వాత...ఎస్సీ కాలనీలలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి వారికి సమస్యలు ఏమైనా ఉన్నాయోమనని తెలుసుకున్నారు. ఈ సమావేశంలో పెద్దవడగూరు సి.ఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## అరుణాచలేశ్వరుని అనుష్టానం కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబిక లక్ష్మీనారాయణ

అనంతపురం, ఏప్రిల్ 26 (అనంత ప్రభ)
అనంతపురం పట్టణంలోని జి ఆర్ ఫంక్షన్ హాల్ నందు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో తమిళనాడులోని అరుణాచలం నుండి ఉత్సవమూర్తులను పురోహితులను పిలిపించి ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు పట్టణంలోనే అనేకమంది భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని మహా రుద్రాభిషేకం, స్వామివారి కల్యాణోత్సవం, జ్యోతి పూజ కార్యక్రమంలో పాల్గొని అరుణాచలేశ్వరుని స్వామివారికి ఎంపీ గారి చేతుల మీదుగా పట్టు వస్త్రాలను సమర్పించి, స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ గారు స్వామివారిని దర్శనం చేసుకొని పూజా కార్యక్రమంలో పాల్గొని అవకాశం కల్పించినటువంటి అరుణాచలేశ్వరుని దేవస్థానం పూజారులని మరియు సాయి ట్రస్టు



సభ్యులను ఎంపీ గారు అభినందించారు. ఇలాంటి భక్తి/ దైవ కార్యక్రమములో పాల్గొనడం సంతోషకరమైనదని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అనేక మంది శివ భక్తులు, సాయి ట్రస్ట్ నిర్వాహకులు చాలా చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్ఓ గారు, స్థానిక నాయకులు రాయల మురళి, జిల్లా ఆసుపత్రి కమిటీ సభ్యులు శ్రీ నరసింహులు గారు అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

## "అనంత ఆణిముత్యాలు" ఎడ్యుకేషనల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ కి రెవిన్యూ, విద్యుత్ శాఖ ఉద్యోగుల సహాయం.

అనంతపురం, ఏప్రిల్ 26 (అనంత ప్రభ)
"అనంత ఆణిముత్యాలు" ఎడ్యుకేషనల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ కింద ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు ఏపీ ఎస్పీడీసీఎల్ మరియు రెవెన్యూ శాఖ లోని ఉద్యోగులు రూ. 75000 ఆర్థిక సాయం అందించడం జరిగిందనిజిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు.
శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు "అనంత ఆణిముత్యాలు" ఎడ్యుకేషనల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీకి జిల్లాలో ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు సహాయం కోసం టి నారాయణస్వామి, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని భూ సంరక్షణ విభాగపు తాసిల్దార్ రూ.50000/- మరియు వి ఎం రవిశంకర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విద్యుత్ శాఖ,



అనంతపురం వారు రూ. 25000/- వేల రూపాయల చెక్కులను జిల్లా కలెక్టర్ కు అందజేశారు.
ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ శ్రీ రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ కే వై సీ చేయించుకోండి

యాడికి, ఏప్రిల్ 26 (అనంత ప్రభ)
యాడికి మండలంలోని రేషన్ కార్డు లబ్ధిదారులు త్వరగా ఈ కే వై సీ చేయించుకోవాలని యాడికి మండల తహసిల్దార్ ప్రతాపరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. యాడికి మండలంలో 2196 మంది ఈ కే వై సీ చేయించుకోలేదని త్వరలోనే వారందరు వారి వారి రేషన్ దుకాణాల డీలర్ల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేయించుకోవాలని లేనియెడల వారికి సంబంధించిన రేషన్ అలాట్మెంట్ రాదని తెలిపారు.



## డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎస్ డి టి లక్ష్మీదేవి



ఆత్మకూరు, ఏప్రిల్ 26 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల పరిధిలోని స్టోర్ డీలర్లు, మరియు ఎండియు ఆపరేటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సి ఎస్ డి టి లక్ష్మీదేవి మాట్లాడుతూ తదుపరి నెలకు సంబంధించి గోడౌన్ లో స్టాక్ సిద్ధంగా ఉందని ఈనెల 30 తేదీలోగా స్టోర్ డీలర్లు స్టాక్ ను తీసుకోవాలని (రేషన్ బియ్యం, చక్కెర)స్టాకు, రేషన్ కార్డ్ లబ్ధిదారుల ప్రాతిపదికన కచ్చితంగా వచ్చాయని సంబంధిత డీలర్లు గాని ఎండియు ఆపరేటర్లు గాని తంబు వేసి రేషన్ తీసుకోని రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యం, చక్కెర లాంటి సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని రేషన్ బియ్యం స్టోర్ డీలర్ల దగ్గర చేరిన తర్వాత స్టాక్ తక్కువ వచ్చిందని ఎలాంటి ఆరోపణలు రాకూడదని సంబంధిత స్టోర్ డీలర్లకు తెలియజేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ నూతన విగ్రహాలను నిర్మించేందుకు భూమి పూజ



మడకశిర, ఏప్రిల్ 26 (అనంత ప్రభ)

మడకశిర పట్టణంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ నూతన విగ్రహాలను నిర్మించేందుకు రాష్ట్ర రవాణా మరియు క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , ఎమ్మెల్యే ఎంఎస్ రాజు గారు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గారు భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు గారు మాట్లాడుతూ.. దళిత, గిరిజన, బలహీన వర్గాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అంబేద్కర్ రాజ్యాంగం రూపకల్పన చేశారని అన్నారు.

త్వరలోనే స్ఫూర్తిప్రదాతల విగ్రహాల నిర్మాణాలను పూర్తి చేసి, ప్రజలందరి మధ్య ఘనంగా ప్రతిష్టాపిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, దళిత, బహుజన సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.


## జె.సి.ఫ్యామిలీ అభిమానుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



యాడికి, ఏప్రిల్ 26 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద జె.సి ఫ్యామిలీ అభిమానుల ఆధ్వర్యంలో చల్లని త్రాగునీరు ప్రయాణికుల సౌకర్యార్థం, పాదచారుల కోసం చల్లని ఫిల్టర్ వాటర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ డీ.ఈ రాంగోపాల్ రెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ హరినాథ్ రెడ్డి హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, తిరంపురం నీలకంఠ, గుండా నారాయణస్వామి, కోడూరు నీలకంఠారెడ్డి, వెలిగండ్ల ఆదినారాయణ, నరసింహ చౌదరి, రహంతుల్లా, మధురాజు, బద్దెల రాముడు, రామచంద్ర, కూన వెంకటస్వామి, సెల్ పాయింట్ చాంద్ బాషా, వంకం నాగరాజు, ఫైబర్ చందు, ఫిరోజ్ భాషా, లియో బాబు, లియో కుమారస్వామి, లియో యువరాజ్, లియో నరేష్, వాల్మీకి రవి, వాల్మీకి పాండు, హాజీ పిరా, సఫారే కుమార్, పల్లా శివ, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, జె.సి. అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తాం పార్టీ బలోపేతంకు కృషి చేయండి



అనంతపురం, ఏప్రిల్ 26 (అనంత ప్రభ)

వైయస్సార్ సీపీ లో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం నగర ఉపాధ్యక్షులుగా నియమితులైన రమణారెడ్డి వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైయస్సార్ సీపీ కార్యకర్తల పై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలనను గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు తప్పకుండా ఉంటుందన్నారు.కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రూడ్ సెట్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ



రాప్తాడు, ఏప్రిల్ 26 (అనంత ప్రభ)

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఎస్కే స్టేడియం ప్రక్కన ఆకుతోటపల్లి లో ఉన్నటువంటి గ్రామీణ అభివృద్ధి మరియు స్వయం ఉపాధి శిక్షణ రూడ్ సెట్ సంస్థ ద్వారా నిరుద్యోగ యువకులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు రూడ్ సెట్ ఉషారాణి తెలియజేశారు. (వయసు) 19 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు గల నిరుద్యోగ యువకులు హౌస్ వైరింగ్ కంప్యూటర్ ట్యాలీ, సెల్ఫోన్ రిపేరీ లాంటి టెక్నికల్ కోర్సుల్లో ఒక నెలరోజుల పాటు ఉచిత శిక్షణ పొందవచ్చని దరఖాస్తు చేసుకోవడానికి ఆసక్తి ఉన్న యువకులు మే నెల 13 వ తేదీ గడువు లోగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత ఉపాధి శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చని సంస్థ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. శిక్షణ సమయంలో ఉచిత శిక్షణ తో పాటు ఉచిత వసతి, ఉచిత భోజనం, కల్పించడం జరుగుతుందని సంబంధిత టెక్నికల్ కోర్సుల్లో శిక్షణ కాలం పూర్తయిన తర్వాత శిక్షణ పొందిన యువకులకు రూడ్ సెట్ ద్వారా శిక్షణకు సంబంధించి గుర్తింపు సర్టిఫికెట్ జారీ చేసి ఉపాధి కల్పించినట్లు అలాగే ఉచిత శిక్షణ తో పాటు సర్టిఫికెట్లు పొందిన యువకులకు బ్యాంకు నుండి రుణాల మంజూరుకు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు రూడ్ సెట్ డైరెక్టర్ చేశారు. మరిన్ని పూర్తి వివరాలకు 96188 76060,9492583484 సంప్రదించారన్నారు

## వాల్మీకిజిల్లా కార్యదర్శిగా తిప్పయ్య నియామకం



ఉరవకొండ, ఏప్రిల్ 26 (అనంత ప్రభ)

ఉరవకొండ మండలం ఆమిధ్యాల గ్రామానికి చెందిన తిప్పయ్యను జిల్లా వాల్మీకి సంఘం కార్యదర్శిగా నియమించారు. జిల్లా వాల్మీకి సంఘం జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి తిప్పయ్య మాట్లాడుతూ వాల్మీకి సంఘాన్ని బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తను నియమించిన వాల్మీకి సంఘం జిల్లా నాయకులు అధ్యక్షుడు ప్రభాకర్ ,ఉపాధ్యక్షుడు మహేష్ కుమార్ ,కార్యదర్శి శ్రీనివాసరావు ఆర్గనైజింగ్ సెక్రటరీ సతీష్ కుమార్, వీరందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాల్మీకిజిల్లా కార్యదర్శిగా తిప్పయ్య నియామకం



చిలమత్తూరు, ఏప్రిల్ 26 (అనంత ప్రభ)

వీరాపురం మంచి పర్యటక కేంద్రంగా అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శనివారం చిలమత్తూరు మండలంలోని వీరాపురం- వెంకటాపురం చెరువులలో సైబీరియా (ఎర్ర మూతి కొంగలను) నివాస ప్రదేశాలలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూవేల కిలోమీటర్ల దూరంలోని సైబీరియా ప్రాంతం నుంచి వచ్చి వీరాపురం మరియు వెంకటాపురం గ్రామాలలో జనవరి నుంచి ఆగస్టు నెల వరకు ఆవాసాన్ని ఏర్పరచుకొని పిల్లలను పొదిగి తిరిగి వెళ్లే ఎర్ర కాళ్ళ కొంగలు లేదా పెయింటెడ్ స్టార్క్ పక్షులకు తగిన సంరక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ గ్రామాలలో ఈ పక్షుల కేంద్రంగా పర్యాటక అభివృద్ధికి తగిన ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ ఎర్ర కాళ్ళ కొంగలకు తగిన ఆవాసాన్ని ఏర్పాటు చేయడంలో భాగంగా మొక్కల పెంపకాన్ని చేపట్టడంతో పాటు వీరాపురం/ వెంకటాపురం చెరువులలో నీటిని నిల్వ పెంచే చర్యలు, పూడికతీత తదితర పనులను చేపట్టాలి అలాగే పర్యాటకులకు వసతి సదుపాయాలను, పక్షులను చూడడానికి వాచ్ టవర్లను కూడా ఏర్పాటు చేయాలి

ఇంకనూ, పెయింటెడ్ స్టార్స్ పక్షులను సంరక్షించడంలో భాగంగా వీరాపురం/ వెంకటాపురం చెరువును చిత్తడి నేలగా ప్రకటించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పెనుకొండ అటవీ క్షేత్రాధికారి శ్రీ ఈ . జె.శ్రీనివాసులు రెడ్డి మరియు వారి సిబ్బంది, చిలమత్తూరు మండల తాసిల్దారు మరియు వారి సిబ్బంది, వీరాపురం సర్పంచ్ శ్రీ లక్ష్మీపతి రెడ్డి గారు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు









## అరుదైన మౌలిక నీలం పసుపు



### కొబ్బరినూనె,కరివేపాకుతో నూనె..

కొబ్బరినూనె గురించి తెలియని వారు ఉండారు. దీనిలోని పోషకాలు ఆయుర్వేదం ప్రకారం జుట్టుని సంరక్షిస్తుంది. ఇందులో లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జుట్టు షాఫ్ట్‌లోకి చొచ్చుకుపోయి ప్రోటీన్‌లా పని చేస్తుంది. ఇక కరివేపాకులో యాంటీ ఆక్సిడెంట్స్, అమైనో యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టుని పెరిగేలా చేస్తాయి. ఈ రెమిడీని ఉపయోగించడానికి పాన్‌లో కొబ్బరినూనెని వేడి చేసి కొన్ని తాజా కరివేపాకులు వేయండి. దీన్ని వేడి చేసి చల్లారనివ్వండి. దీనిని జుట్టుకి మసాజ్ చేయండి. ఓ రాత్రంతా అలానే ఉంచొచ్చు. లేదా 30 నిమిషాల పాటు ఆగిన తర్వాత షాంపూ చేయండి.

### భృంగరాజ్..

భృంగరాజ్.. ఈ మధ్యకాలంలో ఎక్కువ పాపులర్ అవుతున్న మూలిక ఇది. ఇప్పుడంటే సిటీల్లో ఉన్నవారికి తెలుస్తుంది. కానీ, అంతకుముందు గ్రామాల్లోని వారికి ఇది తెలుసు. ఈ చెట్టులో ఎక్కువగా ఐరన్, విటమిన్ ఇ, మెగ్నీషియం వంటి పోషకాలు ఉన్నాయి. ఇవి జుట్టు కుదుళ్ళని బలంగా చేస్తాయి. నూనెలో ఈ ఆకులు వేసి మరిగించి అది గోరువెచ్చగా అయ్యాక తలకి రాసుకోవాలి. ఇది స్కాల్ప్‌ని బలంగా చేస్తాయి. నిద్రపోయే ముందు తలకి రాయడం వల్ల జుట్టు రాలే సమస్యలు తగ్గుతాయి.

### ఉల్లిపాయ రసం..

ఉల్లిపాయ రసం కూడా జుట్టు పెరిగేలా చేస్తుంది. దీనిలో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి జుట్టుని బలంగా చేస్తుంది. ఉల్లిరసాన్ని కొబ్బరి నూనెలో కలిపి అందులోనే మందార, కరివేపాకు ఇతర మూలికలు వేసి ఆయిల్‌ని మరిగించి గోరువెచ్చగా అయ్యాగా తలకి రాయాలి. దీని స్కాల్ప్, హెయిర్‌కి మసాజ్ చేయాలి. కనీసం 30 నిమిషాలు అలాగే ఉంచండి.

### ఉసిరి పొడి..

ఉసిరి పొడిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. దీనిని రాయడం వల్ల జుట్టు పెరుగుతుంది. ఇందులో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. కొల్లాజెన్‌ని ఉత్పత్తి చేసి జుట్టు పెరిగేలా చేస్తుంది. అందుకోసం ఉసిరి ప్యాక్ వేసుకోవచ్చు. ఉసిరిపొడిని నీటితో కలిపి జుట్టుకి ప్యాక్ వేసుకోవాలి. దీని వల్ల జుట్టు రాలడం తగ్గి బాగా పెరుగుతుంది.

## కడుపులో మంటగా ఉందా? ఈ ఆయుర్వేద చిట్కాలతో వెంటనే ఉపశమనం



ఛాతిలో లేదా కడుపులో మంట, కడుపు ఉబ్బరంగా అనిపించడాన్ని గ్యాస్ ప్రాబ్లం అని చెబుతుంటాం. మనలో ఎవరో ఒకరు ఈ సమస్యను ఏదో ఒక సందర్భంలో ఎదుర్కొనే ఉంటాం. కడుపులో గ్యాస్ చేరినపుడు ఛుక్తాయాసంగా ఉంటుంది. గ్యాస్ పైకి లేదా పక్కలకు విస్తరించినపుడు రకరకాలుగా నొప్పి కూడా వస్తుంది. దీని కోసం మాములుగా యాంటీసీడ్స్(%కాత్-ఖఎఅంం%) వాడుతుంటారు. ఇవి ఎక్కువ కాలం పాటు వాడితే కిడ్నీల మీద దుష్ప్రభావం పడుతుంది. అలా అని మందులు వేసుకోకపోతే రోజువారీ జీవితంలో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కనుక ఇతర దుష్ప్రభావాలు లేకుండా చిన్న చిన్న చిట్కాలతో కూడా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.

ఆయుర్వేద వైద్యులు డాక్టర్ డిక్సా భావ్ సర్ సవలియా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అసిడికి కొన్ని చికిత్సల గురించి తెలిపారు. వయసు పెరిగే కొద్దీ పిత్త గుణం ఆధిపత్యం చూపుతుంది. వాత, కఫ దోషాలు బాల్యంలో, ఇంకా వృద్ధాప్యంలో ఎక్కువ ఆధిపత్యంలో ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు.

మనం తీసుకునే ఆహారం విషయంలో నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని సావలియా పేర్కొన్నారు. ఈరోజుల్లో చాలా మంది కంటికి నచ్చింది లేదా రుచి బావుందని తినేస్తున్నారు. ఫలితంగా జీర్ణసంబంధ ఇబ్బందులు వస్తున్నాయి. అంతేకాదు, పెరిగిన ఒత్తిడి కూడా అసిడిటి సమస్య పెరగడానికి మరో కారణం. తగినంత శారీరక శ్రమ లేకపోవడం, వ్యాయామం గురించి పట్టించుకోకపోవడం వంటివి కూడా కారణాలే అని అభిప్రాయపడ్డారు. 12 వారాల పాటు తీసుకోవాల్సిన ఆయుర్వేద చికిత్సల గురించి మూడు రకాల చిట్కాలను వివరించారు "శరీరంలో మాత్రమే కాదు మనసులో కూడా చేరిన పిత్తం తగ్గించి మీ అసిడిటీ సమస్య నుంచి ఉపశమనాన్ని ఇస్తుంది" అని చెప్పారు.

### ధనియాల కషాయం

ఒక గ్లాసు అంటే దాదాపు 300 మి.లీ. నీళ్లు తీసుకొని దానిలో ఒక టేబుల్ స్పూన్ ధనియాలు, 5 పుదీనా ఆకులు, 15 కరివేపాకులు వేసి 5 నిమిషాల పాటు మరిగించాలి. తర్వాత ఈ కషాయాన్ని వడకట్టి పరగడుపున తీసుకోవాలి.

### సోంఫ్

ప్రతి భోజనం తర్వాత ఒక టీ స్పూన్ సోంఫ్ నమలడం ద్వారా కూడా కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం దొరుకుతుంది.

### రోజ్ టీ

ఒక కప్పు అంటే దాదాపు 150 మి.లీ. నీళ్లు తీసుకుని 3 నిమిషాల పాటు మరిగించాలి. దానికి కొన్ని ఎండు గులాబి రేకులను చేర్చి మూత పెట్టి ఉంచాలి. 5 నిమిషాల తర్వాత వడగట్టి తీసుకుంటే మంచిది. దీన్ని రాత్రి నిద్రకు అరగంట ముందు తాగితే మంచి గుణం కనిపిస్తుంది.

ఇలా.. 12 వారాల పాటు పైన సూచించిన చిట్కాలు పాటించి చూడండి. తప్పకుండా మీ సమస్య దూరం అవుతుందని ఆమె హామీ ఇస్తున్నారు. కొందరు క్రానిక్ అసిడిటీతో కూడా బాధ పడుతుంటారు. వీటికి ఆయుర్వేదంలో మంచి పరిష్కారాలు ఉన్నాయని ఆమె తన పోస్ట్ లో వివరించారు.